Regd. No. H. 18.

విడి ప్రతి 30 పైసలు

శుక్రవారం 27-10-72

నెల్లూరు ఐరన్
సిండికేటు
సంతపేట – నెల్లూరు

మావద్ద ఇనుములు అన్నిరకములు హోల్ సేలు వెలకు లభించును. మద్రాసు విజయవాడ పోనుఅవసరంలేదు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 43

"OLUCEM"
(ఓలూసెమ్)
వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింటు
మీ ఇంటిగోడలకు రంగు రంగుల ఓలూసెమ్ వేయండి అందంగానూ వుంటుంది. గోడలోనికి చెమ్మకు చేర నివ్వదు. తయారుచేయువారు:
శోధన్ పెయింట్సు
శోధన్ నగర్
నెల్లూరు-3 ఫోను: 566.

# ప్రసవవేదనలోవున్న రాష్ట్ర భవిష్యత్తు

## సమైక్యతకు భంగం కలగకూడదు—

## ఎవ్వరికీ నష్టం జరగకూడదు!

(మా రాజకీయ పరిశీలకుడు)

రాష్ట్ర భవిష్యత్తు ప్రసవవేదన పడుతున్నది. ఈ వేదన నుండి ఏమి ఉద్భవిస్తుందో, ఏ ఫలితం లభిస్తుందో అని అందరూ ఆవేదన పడుతున్నారు. ఈ పురిటి నొప్పులు రాష్ట్ర శ్రేయస్సుకు ఏ ముప్పును తెచ్చిపెడ్తాయో అని అందరూ ఆందోళన చెందుతున్నారు; కలవరపడుతున్నారు.

ముల్కీ నిబంధనలతో మా గొంతులు కోయవద్దు, మా నోళ్ళు కొట్టవద్దు, మా భవిష్యత్తులు బుగ్గిచేయవద్దు అని ఆంధ్ర ప్రాంతీయులు వికలకంఠంతో నినదిస్తున్నారు. ఆసన్నమైనా సరే సుప్రీంకోర్టు తీర్పుప్రకారం ముల్కీనిబంధనలను యథాతథంగా అమలు జరిపితీరాలని తెలంగాణా ప్రాంతీయులు భల్లూకపు పట్టు పట్టుతున్నారు.

ఇది చిక్కుసమస్య. కక్కమంటే పాముకు కోపం, మింగమంటే కప్పకు కోపం! ఎటుచూచినా అందరూ తమ హక్కులు, తమ భద్రతలు, తమ భవిష్యత్తులు కాపాడబడాలని; వాటిమీద ఎవరూ పెత్తనం చెలాయించడం కాని, అతిక్రమించడం కాని సహించరాదని నినాదాలిచ్చేవాళ్ళే! అంతేకాని, ఈ సమస్యకు పరిష్కార మార్గమేమిటి, ఈ అవాంతరాన్ని అధిగమించే దారి ఏది అని ఒక్కరూ



ఈ పరీక్షలో నెగ్గాలి–
సమైక్యతను నిల్పాలి!

సూచించడానికి పూనుకోవడంలేదు. కనీసం ఆలోచించడానికైనా అవకాశమివ్వడంలేదు. 27వేది హైదరాబాదుకు కేంద్రప్రభుత్వ రాయబారిగా వచ్చిన శ్రీ చవాన్ తనను కల్సుకున్నవారినందర్నీ అడిగినప్రశ్న-'మీరు సూచించే పరిష్కార మార్గమేమిటి?' అని. కాని అందుకు ఒక్కరినోటనుండీ సమాధానం పెగల్లేదట!

ముల్కీ నిబంధనల పేరట రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేయాల్సిందేనా? అంతకన్నా గత్యంతరంలేదా? – రాష్ట్రమంతా ఇదే ప్రశ్న వినిపిస్తూంది. ఐతే దీనికి ఇదమిత్థమైన సమాధానం దొరకడంలేదు. ముల్కీ నిబంధనలు తూచా తప్పకుండా అమలుజరిపితే, ఇక ఆంధ్ర ప్రాంతీయులు నెత్తిన గుడ్డవేసుక రావల్సిందే! ముఖ్యంగా హైదరాబాదు మీద ఆంధ్రులు ఆశ వదలుకోవల్సిందే! రెండు ప్రాంతాలను కలిపి ఏక రాష్ట్రం చేసిన తర్వాత ఒక ప్రాంతం వారికి మరొకటి నిషేధప్రాంతం కావడం అసంగతం. ఇది ఈ నాడు రేపటితో తీరిపోయేదికాదు. తరతరాలు ఈ కారణమ్మంతో, యీ ప్రాంతీయ విభేదాలతో మగ్గిపోయే ప్రమాదముంది. రాజధాని నగరం రాష్ట్రానికి గుండెకాయ. ఏ ప్రాంతంలో వున్నా అది అందరిదీ; అందరికీ దానిమీద సమానమైన హక్కులు, అభిమానాలు వుండాలి. కాని ముల్కీతీర్పు ఈ సమైక్యతా భావానికి గొడ్డలి పెట్టు అయింది.

హైకోర్టు కొట్టివేసిన ముల్కీనిబంధనల మీద సుప్రీమ్‌కోర్టు అప్పీలు చేసుకున్నది ప్రభుత్వం; ఆ తీర్పును అమలు జరపాల్సిందీ ప్రభుత్వమే; అమలుజరపకపోతే అది తెలంగాణా ప్రాంతీయుల న్యాయబద్ధమైన హక్కును భంగపరచడమే అవుతుంది - అని తెలంగాణీయులు వాదిస్తున్నారు. చట్టరీత్యాచూస్తే ఇది సమంజసమే; కాని రాష్ట్రశ్రేయస్సుదృష్ట్యా చూస్తే యిది సమర్థనీయంకాదు.

తెలంగాణా వెనుకబడిన ప్రాంతమే; దాని అభివృద్ధికి ప్రత్యేక సదుపాయాలు కలగజేయాల్సిందే. అయితే ఆ సదుపాయాలు ఇతరుల జీవనోపాధిని, ఉద్యోగావకాశాలను దెబ్బతీసే విధంగా రూపొందితే రాష్ట్రాభివృద్ధే కుంటుపడుతుంది. ఒక ప్రాంతం అభివృద్ధికి, ఒక ప్రాంతీయుల అభ్యున్నతికి ఉద్యోగనిబంధనలు మాత్రమే దోహదకారవుతాయని భావించడం పొరపాటు. అవకాశాలు అందరికీ సమానంగా లభింపచేయాలి. వెనుకబడిన వర్గాల మీద ప్రత్యేక శ్రద్ధ వుండడం అభిలషణీయమే కాని అది పాక్షిక దృష్టికి పక్షపాత వైఖరికి నిదర్శనం కాకూడదు.

ఏది ఏమైనా, ఎవరు ఎటుపోయినా ముల్కీనిబంధనలు అక్షరాలా పాటించితీరాలి అంటే రాష్ట్ర సమైక్యతకు ముప్పు వాటిల్లక తప్పదు. ముల్కీనిబంధనలకోసం



ముంచినా, తేల్చినా
మీదే భారం!

వాటిని అమలు జరపడంలో ఏర్పడుతున్న ఇబ్బందులను అధిగమించడంకోసం రాష్ట్రాన్ని రెండుగా చీల్చడం ఎంత అసమంజసమో; రాష్ట్ర సమైక్యతకు, తెలుగువారినంతా ఒకేచోట కాపురం చేయాలనే తలంపుకు ఆంధ్రప్రాంతీయుల భవిష్యత్తును బలిచేయడం అంతే అన్యాయం. సుప్రీమ్‌కోర్టు తీర్పును పాటించితీరాలను కొంటే రాష్ట్రాన్ని రెండుముక్కలుచేయాలి. లేక రాష్ట్రాన్ని ఒకటిగా వుండాలనుకొంటే ముల్కీనిబంధనలను సవరించితీరాలి. తెలంగాణావారి చట్టబద్ధమైన హక్కులు పరిరక్షింపబడాల్సిందే; అదే సమయంలో ఆంధ్రప్రాంతీయులు ఉద్యోగావకాశాలూ భద్రపరచబడాలి. ఈ రెండూ ఒకేసారి వీలుగాకపోతే, ఈ సమస్యకు పరిష్కారం అంటూ ఏది ఏర్పడకపోతే, ఒక ప్రాంతీయుల భవిష్యత్తుకోసం మరొక ప్రాంతీయుల జీవనావకాశాలు వదలుకోవల్సిన విపత్కర పరిస్థితి తప్పదనుకుంటే, రెండుప్రాంతాల సమైక్యత అనుకూలంగాకుండా, కలతల కాపురంగా తయారయ్యే ప్రమాదం తప్పని పరిస్థితే ఏర్పడితే-అప్పుడు విడిపోవడం న్యాయమే అవుతుంది; అనివార్యమే అవుతుంది; అవసరమే అవుతుంది. కలతలతో కలసివుండడంకన్నా స్నేహంగా విడిపోవడం మంచిది. ఐతే ఇదొక్కటే దీనికి మందు అయినట్టు; యింకొక ఆలోచన, మరొక మార్గం లేనేలేవన్నట్టు కొందరు భావించ

—తరువాత 7 వ పేజీలో

కామధేను శిల్క్సు
(APPROVED RETAIL CALICO SHOW ROOM)
న్యూ టెక్స్‌టైల్స్ షో - రూము
చిన్నబజారు (Tel: 946) నెల్లూరు.
మీ అభిరుచులకు అనుగుణంగా నాగరిక డిజైనులలో
అన్నిరకములు తెప్పించియున్నాము.
కంచి - కొళ్ళగాల్
ధర్మవరం - బెనారస్
ఔరంగాబాద్ - వరయూర్
మాధవరం - మధుర
కోయంబత్తూరు - కోడంబాకం
గ్వాలియర్, కాలోసిల్కు, బాంబే డైయింగ్,
మఫత్‌లాల్ బెంగాల్ సూటింగులు
షర్టింగులు, ధోవతులు.
"సీ త్రూ టెరీకాట్ షర్టింగు" మావద్దే దొరుకును
దయచేసి ఒకసారి విచ్చేయండి. అందరి కోర్కెలుతీర్చగల
కామధేనువు అని రుజువుకాగలదు.

దీపావళి పండుగకు
* * *
పట్టుచీరలు – పట్టుపావడలు
వాయిల్ చీరలు – హేండ్‌లూం చీరలు
కంచి కాటన్‌చీరలు
—— మరియు ——
టెరికాటన్ ఆల్ వెరైటీస్
గ్వాలియర్, బాంబే డైయింగ్స్,
మఫత్‌లాల్, సూటింగ్స్ అండ్ షర్టింగ్స్
దయచేసి విచ్చేసి చూడండి,
నవీన్ వస్త్రాలయ
ట్రంకురోడ్డు — నెల్లూరు
టెలిఫోన్ : 638.

